కర్నూలు | నంద్యాల
వార్త
13 అక్టోబర్ 2025 సోమవారం పేజీలు 4

## ప్రధాని పర్యటన పెండింగ్‌లో ఉన్న ఏర్పాట్ల పనులు పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న అన్ని ఏర్పాట్లను ఈరోజు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ నన్నూరు టోల్ గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణం మరియు హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించారు. సభ ప్రాంగణం, హెలిప్యాడ్ పరిశీలన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం పర్యటన రూట్‌లో బ్యారికేడింగ్ పనులను, పార్కింగ్ ప్రదేశం వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను, అలాగే ఇతర రోడ్ల నిర్మాణ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమన్వయంతో పని చేసి ప్రధాని పర్యటన.. జయవంతం చేయండి

**నంద్యాల, అక్టోబరు 12, ప్రభాతవార్తప్రతినిధి**

మన బారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాకు వస్తున్న సందర్బముగా సభను విజయవంతము చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అధికారులను అదేశించారు. అదివారము తన క్యాంపు కార్యాలయంలో యంపిడిఓ, ఎపిఓ, ఎపియం, యంఎఓలతో సమీక్ష సమవేషము నిర్వహించారు. ఈసందర్బముగా అయన అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన మన బారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్నూలులో సభ ఏర్పాట్లు చేయడము జరిగిందన్నారు. అందుకు నియోకవర్గంనుండి పెద్దఎత్తున ప్రజలు తరలి వచ్చే అవకాశము ఉందని చెప్పారు. ప్రదాన సభకు నియోజక వర్గం నుంచి హాజరయ్యే ప్రజలకు తగిన ఏర్పాట్లు చేయాలని అదికారులను అదేశించారు. ముఖ్యంగా అదికారులంతా సమన్వయంతో పని చేసి సభను విజయవంతము చేయాలన్నారు. సభకుహాజరయ్యే ప్రజలకు రవాణ అహారము తాగునీరు వంటి సదుపాయల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సభకు బారీ ఎత్తునప్రజలు హాజరయ్యే అవకాశము ఉన్న నేపథ్యంలో అందుకుఅగనుణంగా తగిన ఏర్పాట్లు చేయాలని అదేశించారు. ట్రాపిక్ ఇబ్బందులు తలెత్తకుండా సభా వేదికకు ముందుగనే చేరుకునే విదముగా రవాణాఏర్పాట్లు చేయాలని అదేశించారు.



# మెరిసేదంతా.. బంగారమే..!

- తనిఖీలు మరచిన.. తూనికలు, కొలతల అధికారులు
- వేయింగ్ మిషన్ల రెన్యువల్ ఉత్తమాటే...
- తూకాల్లోనూ తేడాలు ..!
- వినియోగదారులకు నిండా మోసం
- దొంగలతో బంగారు దుకాణ దారుల దోస్తీ..?
- జ్యువెలరీ షాపుల్లో మోసాలు





**బంగారం ధరలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయి. ఎంతదాకా పెరుగు తాయో కూడా తెలియదు. దీంతో ఇప్పుడే అంతో ఇంతో బంగారం కొనిపెట్టుకో వాలని చాలామంది ఆరాట పడుతున్నారు. జ్యువెల్లరీ షాపులకు క్యూ కడుతున్నారు. వేలు, లక్షల రూపాయలు పోసి కొన్న బంగారం స్వచ్ఛమైనదేనా, చెల్లించిన డబ్బుకు సరిపోయే తూకం నగ ఇచ్చారా? అన్నది అనుమానమే. చాలా షాపుల్లో బంగారం మాటున రకరకాల మోసాలకు పాల్పడుతున్నారు. రాళ్లతో ఉన్న బంగారు నగలను కొనుగోలు చేస్తే షాపు నిర్వాహకుడు రాళ్లు, బంగారాన్ని వేర్వేరుగా తూకం వేసి, ధర లెక్కగట్టాలి. ఎందుకంటే బంగారం, రాళ్ల ధరకు చాలా వ్యత్యాసం ఉంటుంది. అలా చేయట్లేదు. నగ మొత్తంగా తూకం వేసి బంగారంతో సమానంగా రాళ్లకూ ధర కట్టి వినియోగదారులకు అంటగడుతున్నారు. అర్హత లేని వేయింగ్ మిషన్లతో మోసం చేస్తున్నారు. వాటిని కనీసం రెన్యువల్ చేయట్లేదు. దీంతో జిల్లాలోని కొన్ని షాపుల్లో నిర్వాహకులు చెప్పించే తూకంగా, ఇచ్చిందే బంగారంగా మారిపోయింది. తరచూ తఖీలు చేస్తూ ఈ మోసాలకు చెక్ పెట్టాల్సిన తూనికలు, కొలతల శాఖాధికారులు ఆ విష యాన్నే మరిచారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.**

**కర్నూలు అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణంలో కొంత మంది బంగారు వ్యాపార దుకాణా దారులు దొంగలతో దోస్తీ కట్టి దొంగ బంగారాన్ని కొనుగోలు చేసి.. దాన్ని కరిగించి కొత్త నగలు తయారు చేసి విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం.

**స్వచ్ఛత సంగతేంటో..?**

బంగారు నగ కొనుగోలు చేసేందుకు వెళ్ళే దుకాలు నిర్వాహకుడు చెప్పిన మేరకే స్వచ్ఛత అని వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. అది 22 క్యారెట్లా, 24 అని వినియోగదారులు గుర్తించలేకపోతున్నాడు. పలు దుకాణ దారులు తూకాల్లో చేస్తున్న మోసాన్ని గ్రహించలేకపోతున్నారు. వినియోగదారులకు బంగారంపై ఉన్న మక్కువను క్యాష్ చేసుకుం టున్న కొందరు కేటుగాళ్లు తక్కువ తూకా లతో వారి జేబు గుల్ల చేస్తున్నారు. ఇలాంటి బంగారు దుకాణాలపై నిత్యం తనిఖీలు నిర్వహించి, చర్యలు తీసుకోవాల్సిన తూనికలు, కొలతల శాఖాధికారులు విషయాన్నే మరిచారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గుర్తించకపోతే.. అంతే..!** సాధారణంగా బంగారు దుకాణాల్లో గ్రాముల నుంచి వెయిట్ చూపించే యంత్రాలుండాలి. అలాంటివి జిల్లాలో అతి తక్కువ దుకాణాల్లో మాత్రమే దర్శనమిస్తు న్నాయి. ఫలితంగా చిన్నపాటి బంగారు నగలు కొనుగోలు చేసే వినియోగదారులు మోసపోతున్నారు. మెజార్టీ దుకాణాల్లో 10 మిల్లీ గ్రాముల నుంచి...

• వివరాలు 2లో

## ప్రధాని సభపై కూటమి.. నాయకులతో సమీక్ష

**బనగానపల్లె, అక్టోబర్ 12, ప్రభాతవార్తః** 16న దేశ ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఉన్నందున ఆదివారం మం త్రి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బూత్ యూనిట్, క్లస్టర్ స్థాయి ఇంచార్జీలు, బిజెపి, జనసేన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి పార్టీ పరిశీలకుడు గిద్దలూరు శాసన సభ్యుడు ఆశోక్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అదేశాల మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. జిఎస్టీ 2.0 సంస్కరణల అమలు తరువాత తొలిసారి ప్రధాని నరేంద్రమోఢీ మన కర్నూలు జిల్లాకు రాబోతున్నారు. మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అన్ని చూసుకుంటున్నారన్న భరోసాతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాను ఈ సభకు వేదికగా ఎంచుకున్నారు. ప్రధాని సభకు కర్నూలు జిల్లాను ఎంపిక చేయడం గర్వకారణంతో పాటు మన బాధ్యత మరింత పెంచింది. గత ఎన్నికలకు ముందు ప్రకాశం జిల్లా మొత్తాన్ని ముందుండి వెన్నుతట్టి ప్రోత్సహించిన వ్యక్తి బీసీ జనార్థన్‌రెడ్డి నేడు తామంతా ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో ఆయన పాత్ర మరువలేనిది పార్టీ నిర్ధేశించిన లక్ష్యాన్ని మించి నియోజకవర్గం నుంచి జనసమీకరణ జరుగుతుందని ఆశిస్తున్నాను. అదిష్టాం అశ్చర్యపడే విధంగా స్థానికంగా ప్రజలు సభకు తరలిరావాలి. గత ఏడాది కాలంగా ఆర్అండ్‌బి శాఖ మంత్రిగా ఆయన పాలనలో తనదైన ముద్ర వేశారన్నారు. ప్రస్తుతం జిఎస్టీ2.0 సంస్కరణలు గ్రామ గ్రామాన అమలవుతున్న తీరు చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెలే ఆశోక్‌రెడ్డి అన్నారు.




## పట్టించుకోని.. పర్యాటకం..!

**: అభివృద్ధి చేస్తే బహుళ ప్రయోజనం**

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలో నల్లమల అడవి తల్లి ఒడిలో వెలసిన సంగమేశ్వరం క్షేత్రాల సమీప ప్రదేశాల్లో పర్యాటక అభివృద్ధి ఎన్నో సానుకూలతలు ఉన్నా ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. సంగమేశ్వరం అవతలి ఒడ్డున ఉన్న తెలంగాణలోని సోమశీల ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం అతిథిగృహాలు, బోటింగ్ శ్రీశైలం క్షేత్రానికి ప్రయాణికుల బోట్‌ను నడుపుతూ అక్కడి ప్రభుత్వం ఆదాయం పొందుతుంది. వాటితో పాటు అక్కడ దుకాణాలు ఏర్పాటుచేసుకొని సుమారు వంద కుటుంబాల వరకు జీవనోపాధి పొందుతున్నాయి. అదే వనరులు ఏపీలో ఉన్నా నీరుగారిపోతున్నాయి.






**కొత్తపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్తః** ప్రకృతి వనరులున్నా నిరుపయోగమేః సంగమేశ్వరంలో ఆదాయం చిత్రకారుడి కుంచ నుంచి జాలువారిన వర్ణచిత్రమా అనిపిస్తుంది. పచ్చదనం చీరను చుట్టుకున్న వన దేవతకు జలతిలకంలా కట్టిపడేస్తు కనువిందు చేస్తుంది. ఇక్కడి ప్రకృతి అందాల మధ్యన కృష్ణమ్మ పరవళ్లు చుస్తు మంత్రముగ్దులు కావాల్సిందే. అలాంటి వనరులున్నా ఉపయోగించుకోవడంలో విఫలమవుతు న్నారు. కృష్ణానదిలో బోటింగ్ ఏర్పాటు చేయవచ్చు. ఉండడానికి షెల్టర్లు, హోటల్స్ సరైన బస్సు సౌకర్యం లేక దూర ప్రాంతాల నుంచి ప్రయాణికులు వెంటనే తిరుగుప్రయాణం పడుతు న్నారు. గత తెదేపా ప్రభుత్వం ఒక పర్యాటక హోటల్ నిర్మించి కొన్ని మాసాలు నిర్వహించారు. తరువాత వైకాపా ప్రభుత్వం అసలు పట్టించుకోకపోవడం అద్దాలు పగిలి శిథిలావస్థకు చేరుకుంది. వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సందర్శకులు కోరుతున్నారు. అలాగే సంగమేశ్వరం నుంచి కృష్ణానదిలో శ్రీశైలం క్షేత్రానికి బోటు నడుపవచ్చు. దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ఏతైన కొండల మధ్య చారుఘోషిని నది ఒడ్డున రాష్ట్రంలో సరస్వతి ఆలయం. కొలనుభారతి క్షేత్రం ఉంది. ఆలయ అవరణలో సుమారు 6 నెలల పాటు ఎతైన కొండల నుంచి నీరు జాలువారుతూ జలపాతం జలసవ్వడి చేస్తుంది. ఆలయాన్ని, జలపాతాన్ని చూసేందుకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ప్రయాణికులు తరలివస్తారు. కొలనుభారతి క్షేత్రానికి బస్సు సౌకర్యం లేదు. దాంతో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయ అవరణలో పర్యాటక హోటల్స్, షెల్టర్స్ ఏర్పాటుచేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది.

# ప్రకృతి వ్యవసాయంతోనే.. ఆరోగ్యకర సమాజనిర్మాణం సాధ్యం






**నంద్యాల, అక్టోబరు 12, ప్రభాతవార్తప్రతినిధి** రసాయన ఎరువులు, క్రిమి సంహారిక మందులు లేకుండా వ్యవసాయం చేస్తే అందులో నుండి వచ్చే అమానదాన్యా వల్ల ప్రజల అరోగ్యము ఎంతో బాగుటుందని రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. అదివారము టెక్క మార్కెట్ యాదు నందు గో అదారిత ఉత్పత్తులు వాటిని అవశ్యకతపై ప్రజలకు అవగామన కల్పించేందుకు కామదేను సిరిసంపద నవనందుల నంద్యాల గో చెంత గో అదారిత ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల సంత కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు హాజరు అయిన మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయముతోనే మన సమాజం ఎంతో అరోగ్యకరముగా ఉంటుందిన చెప్పారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారిక మందులు లేని అహారము మన ప్రజల అరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. దీనిని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. రైతులు ఈ విదానంలో సాగు చేసి ప్రజలకు స్వచ్ఛమైన అహారాన్ని అందించాలన్నారు. గో అదారిత వ్యవసాయం వల్ల భూసారము పెరుగుతుందని పర్యావరణ సమతౌల్యము కాపాడబడుతుందని చెప్పారు. నంద్యాల జిల్లారైతులు ప్రకృతి వ్యవసాయ ఉత్పతుత్ల సాగులో ముందుండాలని అకాంక్షించారు. ఈ సంలో వివిద రకాలైన గో అదారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు దేశావలి వంగడాలు, కాయగూరలు చిరుదాన్యాలు అయుర్వేద ఉత్పత్తులు ప్రదర్శనకు మరియు అమ్మకానికి ఉంచారు. రైతులు స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాల్సులను మంత్రి పరిశీలించారు.



## ప్రధాని పర్యటనకు.. భారీ భద్రత..!

**: 7,300 మంది పోలీసులతో పహారా**

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఈనెల 16వ తేదీన కర్నూలులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమీక్ష నిర్వహించారు. ఆదివారం ఓర్వకల్లు మండలం, నన్నూరు సమీపంలోని రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సెక్టార్ పోలీసు ఉన్నతాధికారులు, లైజనింగ్ ఆఫీసర్లతో కలిసి పర్యటన బందోబస్తుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రధాని పర్యటన నిమిత్తం మొత్తం 7,300 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కు నియమించామన్నారు. అన్ని రూట్లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. వాహన మళ్లింపులు పార్కింగ్: ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు నాగాలాపురం వద్ద మళ్లింపుచేసి బస్తిపాడు-తడకనపల్లి మార్గం ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలన్నారు. డోన్, ప్యాపిలి, తుగ్గలి, పత్తికొండ ప్రాంతాల వాహనాలు నేషనల్ హైవే మీదుగా తడకనపల్లి రూట్ ద్వారా రావాలి. కర్నూలు వైపు నుంచి వచ్చే వాహనాలు నన్నూరు టోల్‌గేట్ దాటి రాగమయూరి పార్కింగ్ ఏరియాకు చేరుకోవాలి. నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె ప్రాంతాల వాహనాలు నంద్యాల రోడ్ మీదుగా రాగమయూరి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలి. ప్రతి నియోజకవర్గానికి వేర్వేరు పార్కింగ్ ఏరియాలు కేటాయించామని, అక్కడ ఇండికేషన్ సైన్ బోర్డులు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. అధికారులు ఉపయోగించే వాహనాలకు నెంబర్-2 పార్కింగ్ ఏరియా కేటాయించామని పేర్కొన్నారు. ట్రాఫిక్ డైవర్షన్‌లు, వివిఐపి కాన్వాయ్ రూట్లు, జనసంచారం నియంత్రణ, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై జియోగ్రాఫికల్ మ్యాప్ చూపిస్తూ వివరాలు తెలియజేశారు. ప్రతి సెక్టార్ ఇంచార్జ్, లైజనింగ్ అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. వివిఐపి పార్కింగ్, గ్యాలరీల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో వివిధ జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్ రెడ్డి, దేవరాజ్, మాధవ్ రెడ్డి, దీపికా పాటిల్, జి.కృష్ణకాంత్, కృష్ణకాంత్ పటేల్, శ్రీనివాసరావు, మణికంఠ చందవోలు, దీరజ్ కునుబిల్లి, షెల్కే నచికేత్ విశ్వనాథ్, చక్రవర్తి, లక్ష్మీనారాయణ తో పాటు ట్రైనీ ఐపీఎస్‌లు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## ప్రధాని మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మంత్రి టీజీ భరత్



**కర్నూలు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద సభ ప్రాంగణం ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఈ నెల 16వ తేదిన శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభకు రానున్నారన్నారు.. సభకు హాజరవడంతో పాటు వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్ట్ ల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు.. ఇప్పటికే ఏర్పాట్లు అని కూడా దాదాపుగా పూర్తి అయ్యాయి అన్నారు... ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతంగా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. మంత్రి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు..



## కార్యకర్తలే.. టీడీపీ పార్టీకి బలం

**- ప్రతిఒక్కరూ పార్టీ సభ్యత్వం పొందాలి**

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, అక్టోబరు12, ప్రభాతవార్త;** కార్యకర్తలే టీడీపీ పార్టీకి అసలైన బలమని, ప్రతిఒక్కరూ పార్టీ సభ్యత్వం పొందాలని, టీడీపీ సభ్యత్వం పొందిన వారికి టీడీపీ పార్టీ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో టీడీపీ పార్టీ సభ్యత్వం కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం, అన్నివర్గాల మేలు కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. సభ్యత్వం పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి పార్టీ తరపున రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రతిఒక్కరు సభ్యత్వం పొందాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఆత్మకూరు పట్టణంలో జిల్లా రైతు సంఘం రెండవ మహాసభలు విజయవంతం

**: డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో గద్దల చేతుల్లోకి పేదల భూములు..**
**: మోడీ విధానాలతో స్వదేశీ పత్తి రైతు దివాళా..!**
**: విద్యుత్ కార్మికుల పోరాటాలకు రైతు సంఘం మద్దతు**
**: రైతు సంఘం రెండవ మహాసభలో కే. ప్రభాకర్ రెడ్డి**

**ఆత్మకూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** డిజిటల్ అగ్రీ మిషన్ పేరుతో ప్రభుత్వ భూములను, పేదల భూములను బహుళజాతి కంపెనీలకు అప్పగించడం కోసం చేస్తున్న సర్వే ను మానుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు లోని ఎం ఎం కే ఫంక్షన్ హాల్ లో ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభ జరిగింది. ఈ ప్రతినిధుల సభకు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల ప్రారంభోత్సవ సభలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2014 లో బీజేపీ ఇచ్చిన వాగ్దానం లు అకర్శించాయనిఅయిన హామీలను అమలు చేయడంలో ప్రధాని నరేంద్ర మోడీ విఫలం అయ్యారన్నారు. 2006 లో డా. ఎం ఎస్ స్వామినాధన్ కమిషన్ ను అప్పటి యూపీఏ ప్రభుత్వం వేసింది. రైతులు పండించే పంటలకు పెట్టిన పెట్టుబడులలో సగం ఎక్కువగా నిర్ణయించి కనీస మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆనాడు స్వామినాధన్ కమిషన్ అమలు చేస్తామన్నారని కానీ నేటికీ అమలు చేయలేదన్నారు. కనీస మద్దతు ధరను ఉల్లాంఘించారని ప్రధాని మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదని వ్యాఖ్యనించారు. ఎన్నికల ముందు ఒక్కమాట ఎన్నికల తరువాత మరో మాట చెప్పి రైతులను నట్టేట ముంచిన ఘనత నరేంద్ర మోడీ కే దక్కుతుందని ఆయన విమర్శించారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం విధానాల వలన గంటకు ఒక్క రైతు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆందోళన చెందారు. అనిల్ అంబానీ,ముకేశ్ అంబాని కుటుంబాలకు 4,500 కోట్ల ఆస్థి ని 450 కోట్లకే కారు చౌకగా నరేంద్ర మోడీ ఇస్తున్నాడని ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. 10 ఏళ్ల కాలంలో కార్పొరేట్ శక్తుల అప్పులు రూ.16 లక్షల కోట్లను మాఫీ చేయిస్తున్నారని. రైతుల అప్పులు మాత్రం రద్దు చేయడం లేదని మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేకి ప్రభుత్వమని ఆయన అన్నారు.బహుళ జాతి కంపెనీల విత్తనాలను, పురుగు మందులను మన మార్కెట్ లోకి తెచ్చి కోళ్లగొడుతున్నారన్నారు. ప్రజల, రైతుల సమస్యలను పక్కదారి మరల్చడానికి హిందూ మతోన్మాదన్ని తెరపైకి తెచ్చి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు.రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తూ ప్రజల మధ్య చిచ్చుబెట్టే ఆర్ ఎస్ ఎస్, బిజెపి కుయుక్తులను రైతులు అర్థం చేసుకోవాలని ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కులం, మతం అనే అడ్డుగోడలు కడుతున్న మోడీ చర్యలను తిప్పికొట్టాలన్నారు. నరేంద్ర మోడీ రైతు వ్యతిరేకి విధానాలపై రైతు సంఘాల ఉద్యమాలకు తలోగ్గక తప్పలేదన్నారు. అందుకు నిదర్శనం ఢిల్లీ రైతు ఉద్యమమని గుర్తు చేశారు. విదేశాల నుండి వచ్చే పత్తి పైన విధిస్తున్న 11 శాతం పన్ను ను ఎత్తివేశాడు..మన దేశంలోని పత్తి రైతులను దివాళా తీయిస్తున్నాడు.. పాల రైతులను, మొక్క జొన్న రైతులను, పౌల్ట్రీ పరిశ్రమను, రొయ్య పరిశ్రమను దెబ్బ తీస్తున్నారు. మన వ్యవసాయ ఉత్పతతులపైన అమెరికా పన్నులు వేస్తున్న మోడీ నోరు మేధపడం లేదన్నారు. డిజిటల్ అగ్రి మిషన్ సిస్టమ్ ను తెచ్చి పెద్ద పెద్ద వ్యవసాయ క్షేత్రల పేరుతో ప్రయివేట్ కంపెనీ లకు అప్పగించి రైతులను కూలీలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. చిన్న చిన్న రైతులను వ్యవసాయం నుండి దూరం చేస్తూ బడా కార్పొరేట్ శక్తులకు భూములను అప్పగించాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బినామీ కంపెనీలకు వేల ఎకరాలను కట్టాబెడుతున్నారన్నారు. దేశంలో రైతుల రక్షణ కోసం రైతుల పంటల ను కాపాడుటకోసం రాజకీయాలను పక్కన పెట్టి రైతులు ఏకం కావాలని అబాధ్యత రైతు సంఘం నాయకులు తీసుకొని రైతుల్లో అవగాహనా కల్పించాలన్నారు. విద్యుత్ పోరాటం పాలితంగానే వై ఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చాడని గుర్తు చేశారు. విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ప్రయివేట్ పరం చేస్తుందని, ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా విద్యుత్ కార్మికులు చేస్తున్న పోరాటాలకు రైతు సంఘం మద్దతు ఇస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా విదిస్తున్న సుంకాలపై నోరు మెదపడం లేదన్నారు. రాబోయేె కాలం పోరాటాల కాలమని రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపైన, గిట్టుబాటు ధరల కోసం, నకిలీ విత్తనాల కంపెనీ లకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని, రైతులను చైతన్యం చేయాలనీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్ కార్యదర్శి నివేదిక ను మహాసభలో ప్రవేశపెట్టారు.పాలక వర్గాలు వ్యవసాయం లో అవలభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. వ్యవసాయం సంక్షోభంలో కి నెట్టి కోటీశ్వరులకు వ్యవసాయాన్ని అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు.జిల్లాలోని మెట్ట ప్రాంతాల భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగు నీరు అందిస్తే మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయాన్నారు.రసాయనిక ఎరువుల వల్లనే ప్రజలకు రోగాలు డాక్టర్ నాగన్న ఏపీ రైతు సంఘం రెండవ మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగన్న ప్రతినిధులు మహాసభలో మాట్లాడుతూ 1980 కి ముందు రైతులు ఎక్కువగా వర్షాకాలం వరి. ఎండాకాలం వేరుశనగలాంటి పంటలు వేసుకునే వారిని విత్తనాలను నాడు రైతులే తయారు చేసుకునేవారని. వ్యవసాయానికి అవసరమైన ఎరువుల పశుసంపద ఉపయోగించే వారన్నారు నాడు రైతులు ప్రజలు ఆరోగ్యంగా ఉండేవారు అన్నారు. అయితే 1990 తర్వాత నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా




సాంప్రదాయ ఎరువులు తగ్గిపోయి రసాయిక ఎరువుల వాడకం నేడు ప్రతి మనిషికి బీపీ షుగర్ క్యాన్సర్ బయటపడుతున్నాయి అన్నారు. 1990 తర్వాత బహుళ జాతి కంపెనీలు అన్ని రంగాల్లో విస్తరించి లాభాల కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. నేడు భారతదేశం తాకట్టులో ఉన్నదని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రశ్నిస్తున్న వారిని ఈ ప్రభుత్వాలు ఎలాంటి విచారణ లేకుండా జైలలో వేయడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు భారతదేశంలో అరవింద ఒకప్పుడు భారతదేశంలో 65 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడే వారిని. గ్రామీణ ప్రాంతంలో 30 శాతం మంది మాత్రమే రైతులు ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో పాటు నిరుద్యోగం ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. విద్య వైద్యం వ్యవసాయం భారతీయ ప్రజల హక్కుగా ఉద్యమించవలసిన అవసరం నేడు ఉందని డాక్టర్ నాగన్న అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఐక్య పోరాటాల ద్వారా ఉద్యమించేందుకు ఏపీ రైతు సంఘం ముందు ఉండాలని ఆయన సూచించారు. పేదల భూములను పాలకులు లాక్కుంటున్నారు రైతులు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలి జి.రామకృష్ణ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి.కూటమి ప్రభుత్వం పేదల సాగు చేసుకుంటున్న మూడు కార్లు పండే భూములను లాక్కుంటున్నారని కర్నూలు జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. సౌహార్థక ఉపన్యాసం ఇస్తూ ఎన్నికల ముందు రైతుల భూములను కాపాడుతమన్నా కూటమి నాయకులు అధికారంలోకి వచ్చాక భూములు లాక్కుంటున్నారని తెలిపారు. హెచ్ సి ఎల్ కంపెనీ కి రైతుల భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు సెంటు భూమిని కంపెనీ కి 400 రూపాయలకు ఇప్పిస్తే రైతు సంఘం గా 18,000 లకు ఇప్పించిన ఘనత రైతు సంఘం దన్నారు.కర్నూలు జిల్లాలో చేసిన రైతు పోరాటాలను, అనుభవాలను వివరించారు. ఈ మహాసభల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి. ఏసు రత్నం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు ఎం. నాగేశ్వరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ తదితరులు సౌహార్థక ఉపన్యాసం ఇచ్చారు. రైతంగం చేసే పోరాటాలకు తమ సంఘాలు అండగా ఉంటామని తెలిపారు.మహాసభల్లో రెండు రోజులు ప్రజానాట్యమండలి కళాకారులూ చిన్న బాలహుసేన్, సుబ్బారాయుడు, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, వీరసేన,తదితరులు విప్లవ గీతాలు పాడి వచ్చిన ప్రతినిధుల్లో ఉతతేజన్ని నింపారు.మహాసభలో తీర్మాణాలు ఇవ్వే ఆత్మకూరులోని ఎం ఎం ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏపీ రైతు సంఘం నంద్యాల జిల్లా రెండవ మహాసభలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు పలు తీర్మాణాలను ప్రవేశ పెట్టగా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు బలపరుచగా మహాసభలో పాల్గొన్న రైతు ప్రతినిధులు అమోదించారు.అందులో కొత్తపల్లి, పాములపాడు మండలాల్లో ని మెట్ట ప్రాంతాలతోపాటు, నంద్యా లజిల్లా వ్యాప్తంగా ఉన్న మెట్ట భూములకు లిఫ్ట్ ల ద్వారా సాగు నీరు ఇవ్వాలని తీర్మానాలు చేశారు.ప్రొఫెసర్ స్వామి నాథన్ సూచించిన విధంగా అన్ని రకాల పంటలకు సి 2+50 ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలని, ప్రతి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం రైతుల వద్ద ఉన్న అన్ని రకాల మొత్తం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల నాణ్య మైన విత్తనాలను ప్రభుత్వమే సబ్సిడీ ధరలకు సరఫరా చేయాలి.అన్ని రకాల పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలి. పంటల బీమా లో ప్రైవేట్ కంపెనీల జోక్యం అరికట్టాలి. పెరుగుతున్న రైతుల అత్తుహత్యలనివారణకై దేశవ్యాప్తంగా రైతుల పంట రుణాలను రద్దు చేయాలి. భూ సర్వేలో జరుగుతున్న లోపాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. వాటిని సరిచేయాలి. బలవంతపు భూసేకరణ సేకరణ చేపట్ట రాదు. జరిగిన చోట 2013 కేంద్ర ప్రభుత్వ భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి.జిల్లాలో అడవి జంతువుల భారీ నుండి రైతుల పంటలను కాపాడాలి. అటవీ సమీప పంట పొలాల్లో రక్షణ వలయాలు ఏర్పరచాలి. తెలుగు గంగ, ఎస్సార్ బీసీ, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కింద అసంపూర్తిగా ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలి. కుందూ నది పైన లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేయాలి. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలి. అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు ఒకేసారి కౌలు రైతుల అకౌంట్లో జమ చేయాలి. పాత చట్టాన్ని మార్చి కొత్త చట్టాన్ని అమలు చేయాలి.బేతంచెర్ల మండలం గూటుపల్లి చెరువును రిజర్వాయర్ గా మర్చి ఈ రిజర్వయర్ కు హంద్రీ నీవా ద్వారా నీటిని నింపాలి... ఎస్ ఆర్ బీసీ, ఎస్ ఆర్ ఎం సిలపై లిఫ్ట్ ఇరిగేషన్ లు ఏర్పాటు చేయాలని, వాటి ద్వారా, మల్యాల ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతాలకు సాగు నీరు ఇవ్వాలని మహాసభ లో తీర్మానం చేశారు.



## మెరిసేదంతా.. బంగారమే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మొద లయ్యే యంత్రాలను వినియోగిస్తున్నారు. తద్వారా వినియోగదారులకు తూకాలు అర్థంకాకుండా మోసాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో 24 క్యారెట్ల బంగారు నగలు తీసుకున్న వారికి.. వారివ ద్దనున్న నకిలీ యంత్రాలతో అవి 22 క్యారెట్లు బంగారు నగలని తెలుసుకోలేకపోతున్నారు. తూకాల్లో గ్రాము నుంచి 1.50 గ్రాముల వరకు బంగారాన్ని తక్కువ ఇస్తున్నట్లు సమాచారం. మోసాలకు పాల్పడుతున్న దుకాణాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ఉదాసీనతతో వ్యవహరిస్తు న్నారన్న విమర్శలు మూటగట్టుకుంటున్నారు. దీంతో దుకాణ దారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారిందనడంలో సందేహం లేదు.

**రాళ్ల బంగారంతో.. జర జాగ్రత్త..!**

చాలా మంది... రాళ్ల బంగారంపై ఎక్కువ మక్కువ చూపుతుంటారు. చేతి ఉంగరాలు, చైన్ లాకెట్లు, నక్లెస్ తదితరాలను రాళ్లతో తయారు చేయించుకుంటుంటారు. బంగారం ధర, స్టోన్ ధరల్లో చాలా వ్యత్యాసాలున్నాయి.. కొంత... మంది బంగారు దుకాణ దారులు దీనిని క్యాష్ చేసుకుంటూ వినియోగ దారులను మోసం చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా రాళ్లతో ముడిపడిన బంగారు నగలను కొనుగోలు చేస్తే రాళ్లను వేర్వేరుగా తూకం వేయాలి. వాటి ధరలను బిల్లుల్లో సైతం వేర్వేరుగా చూపించాల్సి ఉంటుంది. 10 గ్రాముల స్టోన్ కలిగిన ఉంగరం తీసుకుంటే.. అందులో దాదాపు ఒక మిల్లీ గ్రాము స్టోన్ ఉంటే.. కొందరు కేటుగాళ్లు మొత్తం 10 గ్రాములు బంగారం ధరకే అమ్మేస్తున్నట్లు సమాచారం.

**వేయింగ్ మిషన్ల రెన్యువల్ సంగతేంటో..?**

సాధారణంగా బంగారం దుకాణాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ తమ వద్ద ఉన్న వేయింగ్ మిషన్లకు తూనికలు, కొలతల శాఖ నుంచి రెన్యు వల్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకోవాలి.. అధికారులు మిషన్ ను పరిశీలించి తక్కువ తూకాలన్నా, ఏదైనా సమస్య ఉన్నా సరిచేసి, రెన్యువల్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. కొంతమంది శాఖ ఇచ్చే రెన్యువల్ సర్టిఫికెట్లను తీసుకోకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ఎన్ని బంగారు దుకాణాలున్నాయి..ఎంతమంది రెన్యువల్ సర్టిఫికెట్లు తీసుకున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల విషయాని కొస్తే వారు ఆడిందే ఆట.. పాడిందే పాట చందంగా తయారైందనే చెప్పాలి. ఫైనాన్స్ సంస్థల్లోకి బంగారు నగలను తాకట్టు పెట్టుకునేందుకు వెళ్తే... వారు వేసిన తూకం.. ఇచ్చే డబ్బు తీసుకుని రావాల్సిందేనన్న బాధితులు వాపోతున్నారు. కొందరు ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకు నిర్వాహకులు వేయింగ్ మిషన్లలో తక్కువ తూకాలు నమోదు చేసుకుని, వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఆ ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు, బంగారం దుకాణాల్లో వేయింగ్ మిషన్లకు రెన్యువల్ సర్టిఫికెట్లు తీసుకున్నారా..? లేదా అని పరిశీలించాల్సిన తూనికలు, కొలతల శాఖాధికారులు పట్టించుకోవట్లేదన్నది బహిరంగ రహస్యమే. కార్యాలయానికి వచ్చిన వారికి మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేస్తూ తమ పనైపోయిందని అధికారులు భావిస్తుండటంతో మోసాలకు అడ్డకట్ట వేయలేక పోతున్నారడంలో సందేహం లేదు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి


**- వడ్డెరసంఘం**

**వెల్దుర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో అక్టోబర్5న ఆదివారం అర్ధరాత్రి గ్యాస్ లీకైన అగ్ని ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కాలిన గాయాల పాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర తెదేపా బిసి సెల్ ఉపాధ్యక్షులు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె.తిరుపాల్‌బాబు, వెల్దుర్తి మండలం వడ్డెరసంఘం అధ్యక్షులు వడ్డె మహేష్‌బాబు, నాయకులతో కలిసి ఆదివారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 9 సంవత్సరాల బండ అనిల్ వద్దకు వెళ్లిన ఆయన వైద్యసేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ సందర్భంగా తిరుపాల్‌బాబు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఇలా ఒక వారం వ్యవధిలోనే చనిపోవడం తమను కలచివేసిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ బాలుని న్ హైదరాబాద్‌లోని నిమ్స్ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో వడ్డెరసంఘం తరపున పోరాటం తప్పదన్నారు.వెల్దుర్తి మండలంలో వరుస గ్యాస్ లీకేజి ఘటనలు జరుగుతున్న గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారులకు అవగాహన కల్పించకపోవడం విచారకరమన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఆ కుటుంబ పెద్ద బండనాగరాజు(40),చిన్నకుమారుడు చరణ్(3),5నెలల గర్భిణీగా ఉన్న అతని భార్య బండ సువర్ణకు అబార్షన్ అయి కడుపులో ఉన్న శిశువు గర్భంలోనే కన్నుమూసిందని,ఆ తర్వాత బండ సువర్ణ (32) సైతం చనిపోయిందన్నారు.మార్చురీ వద్దకు వెళ్లి బాధిత కుటుంబసభ్యులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. రాష్ట్ర తెదేపా బిసి సెల్ ఉపాధ్యక్షులు,వడ్డెర సంఘం రాష్ట్ర అధ్య క్షులు జె.తిరుపాల్‌బాబు, వెల్దుర్తి మండల వడ్డెరసంఘం అధ్యక్షులు వడ్డె మహేష్,నాయకులు వడ్డె అశోక్,డోన్ అంజి,వెంకటేష్, శ్రీను, శ్రావణ్, పాల్గొన్నారు.



## హొళగుంద దుర్గా ప్రసాద్‌కు జీవిత సాఫల్య అవార్డు

**హొళగుంద, అక్టోబరు12, ప్రభాతవార్త;** బహుజన టైమ్ స్ మేనేజింగ్ డైరెక్టర్ హొళగుంద దుర్గాప్రసాద్‌కు వే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం జీవిత సాఫల్య అవార్డును పొందారు. ఫోరం ఫర్ ఆర్‌టీఐ సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు నరసారావుపేట నుంచి అందించారు. మనం ఫౌండేషనన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ నేషనల్ అవార్డు హైదరాబాద్ నుంచి, తెలుగు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా విభూషణ్ అవార్డు విజయవాడ నుంచి, దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు హైదరాబాద్ నుంచి, దళిత్ బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో శంబుకుడి అవార్డు, నాగర్ కర్నూలు నుంచి పొందారు. ఆదివారం వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును తిరుపతి నుంచి అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ అవార్డులతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. తన సేవలను గుర్తించి అవార్డును అందించడం సంతోషంగా ఉందన్నారు. దుర్గాప్రసాద్‌కు అవార్డు రావడం పట్ల పలువురు నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.




## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికై స్థల పరిశీలన చేసిన రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్

**హొళగుంద, అక్టోబరు12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో కురువ కులానికి సంబంధించిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఎల్లార్తి-ఆదోని రహదారిలో కనకదాసు సర్కిల్ విగ్రహ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు. ఆదివారం ఆయన హొళగుందలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కురువల ఆరాధ్య దైవం కనకదాసు విగ్రహం ప్రధాన కూడలిలో ఆవిష్కరణ, కురువలకు కమ్యూనిటీహాల్ కోసం నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కురువ కులస్థులు ఐక్యంగా ఉండాలన్నారు. కురువల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భీరప్ప పూజారి, సిగాటే కె.ఆంజనేయ, ఎల్లార్తి దర్గన్న, వందవాగిలి సర్పంచ్ శేషన్న, గజ్జహళ్లి టీడీపీ సీనియర్ నాయకుడు బొజ్జన్న, వందవాగిలి వెంకోబ, గర్జప్ప పాల్గొన్నారు.



## వైభవంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశిమి ఉత్సవాలు

**కొత్తపల్లె, అక్టోబర్ 12, ప్రభాతవార్తః** ఆర్ఎస్ఎస్ వంద సంవత స్రాల ప్రస్థానాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కొత్తపల్లి మండల పరిధిలోని హిమగిరిజా దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం శతాబ్ది ఉత స్వాలు ఆర్ఎస్ఎస్ విభాగ్ భౌదికే ప్రముఖ్ నారాయణ ఆచారి ముఖ్య అతిథిగా వాసుదేవరెడ్డి, హనుమంతురెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1925 అక్టోబరు 25 విజయదశమి రోజు డాక్టర్ హేడ్గెవార్ ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారని అప్పటి నుంచి నిరంతరాయంగా దేశభక్తి సామాజిక సమగ్రతను ప్రపంచానికి వివరిస్తు విపత్తుల నుంచి ప్రజలను రక్షిస్తు భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణలో నిస్వార్థత లేకుండా వంద సంవత స్రాలు పూర్తిచేసుకుందన్నారు. ఆర్ఎస్ఎస్ వందసంవత స్రాల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు లక్షలాది స్వయం సేవక్‌లను తయారు చేసుకున్న ఏకైక సంస్థ అన్నారు. స్వయంసేవక్‌లందరు భాగస్వాములై ప్రజలను చైతన్యవంతులుగా చేయాలనా న్నరు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు రామకృష్ణ, రాజగోపాల్‌రెడ్డి, రాజేష్, బిజెపి నాయకులు శంకర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామివారికి పూజలు

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**హొళగుంద, అక్టోబరు12, ప్రభాతవార్త;** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పంపయ్య, మహేష్ స్వాములు పూజా కార్యక్రమాలు నిర్వమిరచారు. స్వామి వార్లకు అభిషేకాలు, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చనలు చేసి మహా మంగళహారతిని అందించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, మహిళలు ప్రతి మెట్టుకు బండారు, కుంకుమను అంటిస్తూ మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తలకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



## ఘనంగా దేశాయికృష్ణ వర్ధంతి

**కౌతాళం, అక్టోబరు12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో కీ.శే. దేశాయి కృష్ణ 3వ వర్ధంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, వైస్ సర్పంచ్ సత్రి తిక్కయ్య, వడ్డే రాము, మాజీ సర్పంచ్ అవతారం, సుగూరప్ప ధని, పూజారి లింగ, కెంపు బాష, సమద్, సత్రి శ్రీరామ, లింగారెడ్డి, పావడి బసవ, మదిరి ఎంపీటీసీ ముక్కన్న, నారాయణ, ఎన్టీఆర్ నగర్ బాషా, బెస్తరాగప్ప, డ్రైవర్ ప్రహ్లాద, వలంటరీ రామకృష్ణ, సిద్ధ, సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లంగ, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ దేశాయ్ కృష్ణ సేవలు మరువలేనివన్నారు. ఆయన మన నుంచి దూరమై మూడేళ్లు పూర్తి అయ్యాయని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలకు నాయకులు సిద్ధం కండి

**ఆత్మకూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు గ్రామీణ ప్రాంత నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు తెలిపారు ఆదివారం పట్టణంలో పాములపాడు కొత్తపల్లి మండలాల నాయకులు కార్యకర్తలు ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో గ్రామీణ ప్రాంతాలలో కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నారని అన్నారు గ్రామపంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి పార్టీ పెద్ద ఎత్తున గ్రామ సర్పంచులు గెలుపొందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరుగుతుందని అన్నారు నందికొట్కూరు నియోజకవర్గంలో కొత్తపల్లి పాములపాడు మండలాలలో గ్రామ సర్పంచులు గా ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల వివరాలను త్వరలోనే ప్రకటించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని నాయకులకు కార్యకర్తలకు ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు భరోసా కల్పించారు ఈ సమావేశంలో గువ్వలకుంట్ల కృష్ణారెడ్డి, కర్నాటి వెంకట శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ముసలమడుగు మున్న ఎర్రమటం వెంకట్రాముడు, మల్లికార్జున పాములపాడు మండలం నాయకులు హాఫీజ్ ఖాన్, మధు, బండ్ల శేఖర్, బషీర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## గుడిని మళ్ళీ పునర్ నిర్మిస్తాం.. :ఈవో





**కర్నూలు అక్టోబర్ 12, ప్రభాతవార్తః** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో పేరుగాంచి నటువంటి శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారు కర్నూలు జిల్లా కర్నూలు రూరల్ మండలం వెంకయ్య పల్లి గ్రామంలో ఉన్నటువంటి ఆలయం పునర్ నిర్మించడానికి కమిషనర్ ఆర్డర్తో అక్కడున్నటువంటి ఈవో గారి ఆధ్వర్యంలో ప్రస్తుతం ఉన్నటువంటి గుడిని పూర్తిగా తొలగించారు. తర్వాత అమ్మవారి గుడిని పునర్నిమించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈవో గారు తెలిపారు.



# రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని.. మోడీ గోబ్యాక్..!

**పత్తికొండ, అక్టోబరు 12, ప్రభాతవార్త :**



రాష్ట్రానికి ప్రత్యేక హోదా..విభజన హామీలను అమలు చేయని మోడీ గో బ్యాక్ అంటు సిపిఐ, సిపిఎం నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో జరిగిన సమావేశంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ మాట్లాడుతు ప్రధాని మోడీ జీఎస్టీ సంకరణ తగ్గింపు ఘనతారం గురించి మాట్లాడేందుకు ఈ నెల 16న కర్నూలుకు వస్తున్నారని, దేశంలో మూడవ సారి అధికారంకి వచ్చి మోడీ 16 నెలల కాలంలో నాలుగుసార్లు రాష్ట్ర పర్యటనకు వచ్చారని, మోడీ పర్యటనలతో రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యే హోదా వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీలులుఅమలు చేయని మోడీకి రాష్ట్రంలో పర్యటించే హక్కులేదన్నారు. 2017లో మోడీ 28శాతం వరకు జీఎస్టీ విధించినప్పుడే వామపక్షాలు వ్యతిరేకించాయని వారు తెలిపారు. మోడీ పర్యటనను వామపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లుల వారు తెలిపారు. నాయకులు డి.రాజాసాహెబ్, కారుమంచి, సిపిఎం నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రామాంజనేయుఉ, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో జీఎస్టీ 2.0 కార్యక్రమం

**ఆలూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఇందిరా నగర్‌లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు 134,135 బూత్‌లలో సూపర్ సిక్స్,జీఎస్టీ 2.0.కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తున్నదని, జీఎస్టీ తగ్గింపు వలన పేద మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఊరట అన్నారు. అనంతరం టిడిపి సభ్యత్వ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ చెన్నంగి నరసప్ప, బూత్ ఇన్‌చార్జ్‌లు మసాల జగన్, కొమ్ము రామాంజి, పెయింటర్ గోవిందు, తాసి రామాంజి, హులిగప్ప, శాసన రామాంజనేయులు, ఐటిడిపి బెట్టింగ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

**ఆలూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :**



స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎక్కడెక్కడో ఉద్యోగాలలో మరియు వ్యాపారంగాలలో స్థిర పడిన వారందరు ఎన్నో ఏళ్ళ అనంతరం ఒకే చోట చేరడంతో వారు అనందోత్సవంగా ఒకరి నొకరు అప్యాయంగా పలుకరించుకుంటూ యోగాక్షేమాలు తెలుసుకుంటూ ఆలింగేనం చేసుకొని సంతోషం వ్యక్తం చేస్తు పాతజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా వారికి విద్యాబుద్దులు నేర్పిన తమ గురువులైన రుక్మిణి, రమణయ్య, మహాబూబ్‌బాష లను శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కారించి షీల్డ్ అందజేశారు. ఈ సంధర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతు పాఠశాల అభివృద్ధికి,పేద విద్యార్థుల చదవులకు సహాయం సహాకారాలు అంధించాలని, సూచించారు. పాఠశాల ఆవరణంలో సరస్వతిదేవి విగ్రహాన్ని పూర్వపు విద్యార్థులు ఏర్పాటు చేయడం హార్షణీయమని వారు తెలిపారు. అనంతరం పూర్వపు విద్యార్థులకు షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో ఖాళీగాఆ పోష్టులను భర్తీ చేయాలి

**నందికొట్కూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో వసతిగృహాలలో ఖాళీగా ఉన్న వార్డన్,కుక్కర్,కమాటి పోష్టులను వెంటనే భర్తీ చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సంధర్శించి విద్యార్థుల సమస్యలను, భోజన వసతులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు పిడిఎస్‌యు విద్యా ఐపాది కల్పన కోసం పోరాటాలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను కార్పోరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. వసతి గృహాలలోని విద్యార్థులకు పెండిగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు డివిజన్ సహాయ కార్యదర్శిఉ శివతేజ, ఖలీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతవారికే పార్టీ పగ్గాలు

**- టిడిపి మండల కన్వీనర్ ఉన్నం యల్లా నాగయ్య - పట్టణ కన్వీనర్‌గా బుగ్గన ప్రసన్నలక్ష్మీ**

**బేతంచెర్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్తః**





రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన పార్టీ పదవుల కేటాయింపులో బేతంచెర్ల మండలం, పట్టణం కన్వీనర్లుగా మళ్లీ పాతవారికే పార్టీ పగ్గాలు ఇచ్చినట్లు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లం శ్రీనివాస్‌యాదవ్ అదేశాల మేరకు మండల కన్వీనర్‌గా ఉన్నం యల్లా నాగయ్య, పట్టణ కన్వీనర్‌గా బుగ్గన ప్రసన్నలక్ష్మీని నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీశ్రేణులు వారికి అభినందనలు తెలియజేస్తు హార్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదాలకు నిలయమైన గుంతల రోడ్డు

**- పట్టించుకోని అధికారులు**

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 12, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ నాలుగు రోడ్ల కూడలి నుండి కడప హైవే రోడ్డుకు వెళ్లెమార్గంలో శోభమ్మ ఘూట్ నుండి దోస హౌస్ వరకు ఉన్న రోడ్డు చాల గుంతలతో ప్రమాదకరంగా మారింది. చాలమంది వాహన దారులు గుంతలమయం అయిన రోడ్డులో ప్రయాణించి కిందపడి గాయపడుతున్నారు. భారీ వాహానాలు గుంతల్లో ఇరుక్కుని డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇంచార్జీ బరుగోడ్ల ఉశేన్ బాష ఈరోడ్డును సందర్శించి మాట్లాడుతూ గతంలో పలుమార్లు అధికారులకు ఈ విషయంపై విన్నవించినా ఫలితం లేదన్నారు. ఆగష్టులో తూతూ మంత్రంగా వెస్టు తార వేశారు. కనీసం రెండు నెలల కాకముందే రోడ్డు గుంతలమయం అయిందన్నారు. ఒక లారీ గుంతల్లో ఇరుక్కుని లారీ డ్రైవర్ అనేక అవస్థలు పడ్డారన్నారు. లారీకి వచ్చే బాడుగ రూ.2 వేలు అయితే జేసిబితో లాగడానికి రూ.5 వేలు ఖర్చు అవుతుందని డ్రైవర్ అవేదన చెందాడన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి శాశ్వత రోడ్డు వేసి ప్రమాదాలు నివారించాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**- ఘనంగా చిన్మయ మిషన్ అమృతోత్సవాలు**

**ఆదోనిలీగల్, అక్టోబరు12, ప్రభాతవార్త;**

చిన్మయ మిషన్ అమృతోత్సవాల్లో భాగంగా (చిన్మయ మిషన్ స్థాపించబడి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా) ఆదివారం జిల్లా స్థాయి గీతా పఠన పోటీలు ఫైనల్‌కు చేరాయి. పాంతాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఇందులో దాదాపు 36 ంది వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్మయ మిషనన్‌ఆదోని ఆచార్యులు బ్రహ్మచారి నారాయణ చైతన్య మాట్లాడుతూ భగవద్గీత జీవితంలోని ప్రతి సమస్యకి సమాధానమిస్తుందన్నారు. కాబట్టి అందరూ ఆ పుస్తకాన్ని పూజ గదికి పరిమితం చేయకుండా నిత్యం పారాయణం చేయాలని సూచించారు. ఈ పోటీల్లో ఆరు గ్రూపుల్లో తరగతి బట్టి పోటీలు జరిగాయన్నారు. మొదటి గ్రూపు నుంచి పి.సాత్విక్ సాయి ఎల్‌కేజీ చిన్మయ విద్యాలయం, రెండో గ్రూపు నుంచి ఎస్.రిషి వశిష్టి రెండో తరగతి, నేషనల్ పాఠశాల, మూడో గ్రూపు నుంచి కె.గణేష్ 4వ తరగతి విదాయర్థి, శ్రీ జిహ్వేశ్వర విదాల్యం, నాలుగో గ్రూపు నుంచి భవానీప్రియ 5వ తరగతి విద్యార్థిని, నేషనల్ ఎహస్కూల్, 5వ గ్రూపు నుంచి ఆర్.సాయిదీక్షిత్, 7వ తరగతి విద్యార్థి లీలాస్ పాఠశాల, ఆరో గ్రూపు నుంచి కె.పూర్విక 10వ తరగతి విద్యార్థి, చిన్మయ విద్యాలయం నుంచి ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. గెలుపొందిన వారి చన్మయ మిషన్ ఆదోని అధ్యక్షులు యగ్గటి ప్రతాప్, కో ఆర్డినేటర్ సుజాతమ్మ, కార్యదర్శి రఘునాథ్ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ సభ్యులు బాదామి శ్రీనివాస్, శ్రీనివాస్, జగదీష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం

**- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి - ఎం.తాండలో క్రికెట్ పోటీలు ప్రారంభం**



**మంత్రాలయం, అక్టోబరు 12, ప్రభాతవార్త;**

యువకుల శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నారు. ఆదివారం మండలంలోని ఎం.తాండ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను వైసీపీ నాయకులు కరణం గోపాల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రదీప్‌రెడ్డి అభిమానులు ప్రదీప్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని ఈ పోటీలను ప్రారంభం చేశారు. క్రీడాకారులకు నూతన క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. కావునా క్రీడాకారులు ఆడే సమయంలో క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, నారాయణ నాయక్, నాగేష్ నాయక్, రామచంద్రనాయక్, కృష్ణ నాయక్, సురేష్ నాయక్, వీరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం పొందాలి

**- మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్**

**- నెల్లిబండలో సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్**



**దేవనకొండ, అక్టోబరు 12, ప్రభాతవార్త;**

టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం పొందాలని సూచించారు. సభ్యత్వం పొందిన వారికి ప్రమాద సమయాల్లో పార్టీ అండగా ఉంటుందన్నారు. సభ్యత్వం నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి బాలుగౌడ్, గ్రామ నాయకులు కొప్పల లింగన్న, భీమన్నగౌడ్, ఈశ్వర్, యల్లగౌడ్, పురుషోత్తం, కొప్పల శేఖర్, శ్రీనివాసులు, నరేంద్ర, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కారణ్యనియామకాలపై కూటమి ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు

**కోడుమూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త ః**

జిల్లాలో ఇరిగేషన్ శాఖలో కారణ్యనియామకాలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని తుంగభద్ర దిగువ కాలువ డివిజన్ స్థాయి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఎకరవుపెట్టారు. ఆదివారం స్థానిక తుంగభద్ర దిగువ కాలువ సబ్‌డివిజన్ కార్యాలయం ఆవరణంలో ఇరిగేషన్ శాఖ పరిధిలోని ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం ప్రతినిధులు ఇరిగేషన్ శాఖలో నెలకొన్న సమస్యలపై ఉద్యోగులంతా ఇష్టాగోష్టిగా చర్చించుకున్నారు. డివిజన్ స్థాయిలో పనిచేసే అవుట్ సోర్స్ ఉదో్యగులంతా ప్రతి మూడు నెలలకొకసారి బదిలీలు కావడంతో ఆ పనిభారమంతా కింది స్థాయిలో పనిచేసే ఉద్యోగులపై అదనపు భారం పడుతోందన్నారు. కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగులు చేస్తున్నా ఉద్యోగులంతా ఎక్కడా వారు విధులు నిర్వహించ కుండా జీతాలు తీసుకుంటున్నారని ఇలాంటి వాటిపై తామంతా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకోవాల్సిన అవసరమం ఇరిగేషన్ యూనియన్‌పై ఉందని గుర్తు చేసుకున్నారు. అలాగే ఇరిగేషన్ శాఖలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఉద్యోగాల నియమకాలు జరగడం లేదని, అంతే గాక ఏళ్ల తరపడి ఇరిగేషన్ శాఖలో ఖాళీలున్న వాటిని భర్తి చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అంతే గాక ప్రభుత్వం నుంచి రావాల్సిన ఐఆర్,సరెండర్ లివ్,పిఆర్‌సి వంటి వాటితో పాటు పలు సమస్యల సాధనపై జిల్లా స్థాయిలో కూడా ఇరిగేషన్ శాఖ పరిధిలో పనిచేసే ఉద్యోగులంతా ఒక తాటిపికి వచ్చి వాటిని సాధించుకునేందుకు ఉద్యోగులంతా పోరాటం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజిన స్థాయి ఇరిగేషన్ శాఖ సంఘం అధ్యక్షులు ఎం.గులానా మోహిద్దీన్, కోశాధికారి బి.క్రిష్ణయ్య నాయుడు, జనరల్ సెక్రటరి మాదన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు మక్బుల్‌భాష, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు సబ్‌డివిజన్‌లో పనిచేసే ఉద్యోగుల సంఘం సభ్యులు అర్జున్, సుధాకర్, నాగేష్, వెంకటేష్, ఎల్లయ్య, ఓబులేష్, సీరాసాహెబ్ మోహిద్దీన్, బి.ఆంజినేయులు, తిరుపాల్, చంద్ర, భాష, బజారి, తిమ్మరెడ్డి, నాగరాజు, శ్రీను, పెద్దహనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సింగరాజు పల్లెకు బస్సు సౌకర్యం

**కొత్తపల్లె, అక్టోబర్ 12, ప్రభాతవార్తః**



మండలంలోని సింగరాజు పల్లె గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం గ్రామంలోకి వచ్చిన ఆర్టీసి బస్సుకు మామిడి తోరణాలు, పూలమాలలు వేసి పూజలుచేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం హారతులు ఇచ్చి హార్షం వక్తం చేస్తు స్వీట్లు పంచుకున్నారు. గతంలో బసు్స సౌకర్యం లేకపోడంతో అర కిలోమీటరు నడిచి బస్టాండ్ వద్దకు బస్సుల కోసం వేచిఉండేవారమని ప్రస్తుతం బస్సు గ్రామంలోకి రావడంతో ఆత్మకూరుకు వెళ్లెందుకు సౌకర్యంగా ఉందన్నారు. బస్సును సింగరాజుపల్లెకు వేసినందుకు ఆర్టీసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**- టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్**

**దేవనకొండ, అక్టోబరు 12, ప్రభాతవార్త;**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు సంస్కరణలపై ప్రధాని ప్రసంగం ఉంటుందన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## సమాచార హాక్కు చట్టం.. సామాన్యుడికి బ్రహ్మాస్త్రం..!

**పత్తికొండ, అక్టోబరు 12, ప్రభాతవార్త :**



సమాచార హాక్కు చట్టం సామాన్యుడికి బ్రహ్మాస్త్రం లాంటిదని డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు సుధాకర్, కార్తీక్ అన్నారు. ఆదివారం కామ్రెడ్ ఈశ్వర్‌రెడ్డి భవనంలో సమాఆర హాక్కు చట్టం అమలులోకి వచ్చిన రోజు కార్యక్రమాన్ని మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సమాచార హాక్కు చట్టం 2005 అక్టోబరు 12న సామాన్యుడికి బ్రహ్మాస్త్రం లా వినియోగించుకునేందుకు అమలులోకి వచ్చిన చట్టం. కానీ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హాక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వ ప్రభుత్వయేతర అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని దీంతో సామాన్యుడికి సమాచారాన్ని చేరనివ్వకుండా నీరుగారుస్తున్నారని,అదే విధంగా ప్రభుత్వాఉ సమాచార హాక్కు చట్టాన్ని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి అవగాహన వారోత్సవాలను జరపాలని వారు డిమాండ్ చేశారు. మాజీ డివైఎఫ్ఐ మండల నాయకులు లక్ష్మన్న, సమాచార హాక్కు చట్టం సభ్యులు ధనుంజయ, రంగస్వామి, రాజశేఖర్, సుమన్ పాల్గొన్నారు.

## దళిత ఐపిఎస్ పురన్‌కుమార్ మృతి భాధాకరం

**నందికొట్కూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :**



జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడి మరువక ముందే హార్యాన రాష్ట్రంలో దళిత ఐపిఎస్ అధికారి పురన్‌కుమార్ ఉన్నతాధికారుల కుల వివక్ష వేధింపులను భరించలేక ఆత్మహాత్య చేసుకోవడం చాల భాధాకరమని నందికొట్కూరు మాలమహానాడు నాయకులు అవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్తానిక డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద డా.డి.వెంకటేష్, మధు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఒక న్యాయవాది తన మతభావాలకు రాజ్యాంగం నా ్యయవ్యవస్థ కంటే ఎక్కువ విలువ ఇవ్వడం అత్యంత ప్రమాదకరం,రాజ్యాంగ ప్రకారం ఎవరి విశ్వాసం, మతం లేదా భావోద్వేవగం కూడా చట్టం కన్న ఎక్కువ కాదన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టం కోర్టు దిక్కార చట్టం ప్రకారం దర్యాప్తు,భద్రతా లోపాలపై విచారణ, వృత్తి నిషేధం వవరకు చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో ప్రతి రోజు ఎక్కడో ఒక్కచోట దళితులపై వేధింపులు జరుగుతున్నాయని, రాష్ట్రపతి మరియు కేంద్ర ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేపట్టి దోషులను శిక్షించాలన్నారు. భవిషత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని, జాతీయ ఎస్సీ కమీషన్‌ను వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీను, నాగేంద్ర, ధర్మరాజు, భక్షాలు, రవి, ఏసురత్నం, ప్రకాష్‌రావు, విజయరాజు, పాల్గొన్నారు.

## చిప్పగిరి మండల తెలుగుదేశం పార్టీ.. సభ్యత్వం కార్డుల పంపిణీ..

**: వైకుంఠం పిలుపుతో మండలంలో జోష్**

**చిప్పగిరి, అక్టోబర్, 12, ప్రభాతవార్త :**



ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దంపతులు వైకుంఠం జ్యోతి , వైకుంఠం శివ ప్రసాద్ ఆదేశాల మేరకు చిప్పగిరీ మండలంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను ఛిప్పగిరి మండల కన్వీనర్ షేక్షవలి గారి ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లాయర్ షేక్షావలి మాట్లాడుతూ,బూత్ ఇంచర్జులకు ఆయా గ్రామాల్లో తెలుగుదేశం సభ్యత్వ కార్డులను పంపిణీ చేయాలని తెలియజేశారు. టిడిపి సభ్యత్వ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సభ్యత్వంతో పాటు, ప్రమాదవశాత్తు సంఘటన సంభవిస్తే ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫున అందుతుందన్నారు. ఈ కార్యక్రమములో టిడిపి సీనియర్ నాయకులు , ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి ప్రెసిడెంట్ కిష్టప్ప, మాజీ ఎంపీపీ పాముల సన్నప్ప, రామదుర్గం తిమ్మయ్య, కొండా రామాంజనేయులు, దేగులపాడు ఆంజనేయులు, నగర డోన పులికొండ, బంటనహాళ్ సురేష్, దౌల్తాపురం రామాంజనేయులు, బెల్డోన గోవిందు,కార్యకర్తలు,క్లస్టర్ యూనిట్ ఇంచార్జి లు,బూత్ ఇంచార్జి,సర్పంచ్,మాజీ సర్పంచ్,ఎంపిటిసి, మాజీ ఎంపిటిసి, ఎంపీపీ,మాజీ ఎంపీపీ,టీడీపీ యూత్ లీడర్ లు మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమ స్పిన్నింగ్ మిల్ యాజమాన్యం మొండి వైఖరికి వ్యతిరేకంగా పోరాడుదాం

**ఆదోనిటౌన్, అక్టోబరు12, ప్రభాతవార్త;**



రాయలసీమ స్పిన్నింగ్ మిల్ యాజమాన్యం మొండి వైఖరికి వ్యతిరేకంగా పోరాడుదామని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మిల్లు మూతబడి 25 సంవత్సరాలు అవుతున్నా, దాదాపుగా 150 మంది కార్మికులకు గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ తదితర సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. వీటిపై కార్మికులు అనేక ఏళ్లుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా మిల్లు యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. యాజమాన్యానికి ప్రధాన రాజకీయ పార్టీ నాయకులు అండదండలు ఉండడంతో కార్మికుల సమస్య ఇప్పటివరకు పరిష్కారంకాకుండా ఉందన్నారు. ఇప్పటికే కార్మికుల సమస్యను ప్రభుత్వం దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదన్నారు. వారు కూడా కార్మికుల సమస్యన ఉపరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఎమ్మెల్యే పార్థసారథి కార్మికుల సమస్యలపై స్పందించి రాయలసీమ స్పిన్నింగ్ మిల్ యాజమాన్యంపై ఒత్తిడి చేసి కార్మికులకు రావాల్సిన బకాయిలను, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య్కమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకప్ప, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నాయకులు నారాయణ, మిల్లు కార్మికులు కుమార్, మల్లికార్జున, ఖాదర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ శాఖమంత్రిని కలిసిన మైనార్టీలు



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 12, ప్రభాతవార్తః** రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ఆదివారం మైనార్టీ రైట్స్ ఫోరం ప్రసిడెంట్ షేక్ దస్తగిరి అదికార ప్రతినిధి డాక్టర్ షేక్ ఇబ్రహింలు కలిసి మైనార్టీ సబ్సిడి రుణాలు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, వక్ఫ్‌బోర్డు భూముల పరిరక్షణ, వక్ఫ్‌బోర్డు స్థలాల సమస్యలపై ఆయనతో చర్చించారు. వేంపల్లె ఉర్దు కళాశాలకు సంబంధించిన విద్యార్థినిల ప్రొటెక్షన్, కళాశాల అభివృద్ధి అంశంపై ఆయనకు వివరించారు. కడప టౌన్‌లోఅమీర్ పీర్ దర్గా (పెద్ద దర్గా) వక్ఫ్‌బోర్డు పరిధిలో ఉంది. దర్గాకు సంబంధించిన ఏ ఉత్సవమైనా వక్ఫ్‌బోర్డు అనుమతితో జరగాలన్నారు. ఇష్టానుసారంగా పెద్దదర్గా ఉరుసు ఉత్సవం నిర్వహించి అందినంతా దోచుకున్నారు, బోర్డు పరిధిలో ఉన్న పెద్ద దర్గా (అమీన్ పీర్ దర్గా) ఉరుసు ఉత్సవాలు బహిరంగ టెండర్లు నిర్వహించి టెండరు పొందిన వారికి అనుమతించి వక్ఫ్‌బోర్డు ఆదాయాన్ని పెంచాలన్నారు. రాష్ట్ర ముస్లీం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జాకీర్ మౌలాన, ఆళ్లగడ్డ ముస్లీం జేఏసి కన్వీనర్ బీరువాల బాషా, మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అస్రఫ్ అలీఖాన్, సల్ఫిలియా, ఎడు ్యకేషన్ వేల్ఫేర్ సొసైటి జనరల్‌సెక్రెటరీ సయ్యద్ అన్వర్, చాంద్ బాష, మైనార్టీ వేల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహిం పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు పటిష్ట బందోబస్తు ఏర్పాటు..

**: బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**





**నంద్యాల, అక్టోబరు 12,ప్రభాతవార్తప్రతినిధి**

అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇప్పటికే శ్రీశైల పరిసర ప్రాంతాలలు, నల్లమల్ల అడవి ప్రాంతాలలో గ్రేహౌండ్స్ సాయిధ బలగాలు ప్రధాని పర్యటనకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ IPS గారు ప్రధాని పర్యటించే ప్రదేశాలలో అనగా హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.



# వైకుంఠం చొరవతో.. ఆలూరులో పెరిగిన జోష్

**: టిడిపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం**

**చిప్పగిరి, అక్టోబర్, 12, ప్రభాతవార్త:**

ఏళ్ల తరబడి నిరుత్సాహంగా ఉన్న ఆలూరు నియోజకవర్గంలో ఇటీవల ఆలూరు నూతన ఇన్చార్జిగా వైకుంఠం జ్యోతికి తెలుగుదేశం పార్టీ బాధ్యతలను కట్టబెట్టడంతో ఆలూరులో టిడిపి పార్టీలో జోష్ పెరిగింది. టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు చక్క చక్క వేగవంతంగా నాయకులు కార్యకర్తలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు. వర్గ విభేదాలతో చప్ప చప్పగా ఉన్న ఆలూరు లో ఒక్క చాటుగా కార్యకర్తల్లో ఉత్సాహం రేకింతల కొడుతుంది. పార్టీని నమ్ముకొని పార్టీ శిరస్సు అని తలచి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త వైకుంఠం ఇంటికి వెళ్లి ఆలూరులో శాలువా పూలదండలతో సత్కరించి సన్మానించుతున్నారు. అయితే ఆలూరి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆలూరు తాలూకాలోని ఆరు మండలాల్లో ప్రతి గ్రామం కలియతిరిగి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తెలియజేస్తున్నట్లు ఆదివారం ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ప్రభాతవార్తతో తెలియజేసింది. ఈ సందర్భంగా ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లో ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులై అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఏ సమస్య ఉన్న తనకు ఒక్క ఫోన్ ద్వారా తెలియజేస్తే వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే రాష్ట్ర టిడిపి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో సమస్యలను తానే



స్వయంగా వెళ్లి తెలుసుకొని వాటి పరిష్కారానికి శ్రీకారం చూడుతామని తెలియజేశారు. ఈసారి 2029లో ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు.

# నేడు పిజిఆర్ఎస్ రద్దు

**: ప్రధానమంత్రి పర్యటన నేపథ్యమే కారణం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

జిల్లాలో అక్టోబర్ 13 (సోమవారం)న నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. జిల్లా అధికారులు, సిబ్బంది ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమై ఉండడంతో ఈ వేదికను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సి.యం.సహానిధి పేదలకు.. పేదలకు పెన్నిది



**తుగ్గలి, అక్టోబరు 12,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి..పేదలకు పెన్నిదిలా మారిందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయం నందు నియోజకవర్గంలోని లబ్దిదారులకు 41 చెక్కులు రూ.30.30లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఆనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులలో చేరి అధికంగా డబ్బు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సి.ఎం.సహాయ నిధి కొండంత అండనిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థిక సహాయం అందుకున్న వారు సి.ఎం.చంద్రబాబుకు, ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, బీసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మైరాముడు, జైరాఆముడు, లక్ష్మణ్‌స్వామి, రవి, కావలి అంజి, హోటల్ మల్లి, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

**శ్రీశైలం అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



నేడు శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం చేయనున్నారు ఇటీవల రాష్ట్ర ప్రభూత్వం శ్రీశైల దేవస్థానానికి నూతన ట్రస్టు బోర్డు నియమించి దానికి ఛైర్మెన్ గా పోతుగంటి రమేష్ నాయుడు ని 16 మంది సభ్యులను మొత్తంగా 17 మందిని సభ్యులను ఐదు మంది ప్రత్యేక ఆహ్వానితులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఈ మేరకు రేపు ఉదయం 9:05 నిమిషాలకు శ్రీశైలంలోని చంద్రావతి కళ్యాణ మండపం వద్ద ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ గా పోతు గుంట రమేష్ నాయుడు 16 మంది సభ్యుల తో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారానికి ఇప్పటికే దేవస్థానం అధికారులు ఆయా ఏర్పాట్లను పూర్తి చేశారు ఈ ట్రస్ట్ బోర్డు రెండు సంవత్సరాల పాటు కొనసాగనుంది.

# 14న పురపాలక సంఘం సమావేశం

**నందికొట్కూరు, అక్టోబరు 12,ప్రభాతవార్త:**



ఈ నెల 14న నందికొట్కూరు పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ వారి సర్వసభ్య సమావేశం చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించ బడుతుందని పురపాలక సంఘం కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, ఇతర సమస్యలపై చర్చించేందుకు పాలకవర్గం సభ్యులు హాజరు కానున్నారని కావున అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కమీషనర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**బేతంచెర్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో అదుపు తప్పి ఎక్సల్ ద్విచక్రవాహనం డివైడర్‌ను ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. డోన్‌కు చెందిన మంగళి రంగడు, మంగళి రామరాజులు ఎక్సల్‌పై బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామానికి వస్తుండగా రంగాపురంలోని ఎన్ఎస్–343 డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రగాయాలు అయ్యాయి. ఒకరికి కాలువిరగగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇరువురిని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు.



# సమన్వయ కమిటీ తో.. ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు



**కర్నూలు, హాస్పిటల్అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

ఈ నెల 16న కర్నూలులో జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోది బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు శనివారం కర్నూలు జిల్లా కేంద్రానికి విచ్చేశారు..ఈ సందర్భంగా పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు,స్థానిక నేతలతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడిని ఘనంగా ఆహ్వానించిన స్వాగతం పలికిన వారిలో కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, యం.యల్.సి బి.టి.నాయుడు, శాసన సభ్యులు గౌరు చరితా రెడ్డి (పాణ్యం), బొగ్గుల దస్తగిరి (కొడుమూరు), కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్డి.సి.ఎం.ఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, ఆదోని నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకులు కె.ఉమాపతి నాయుడు, కర్నూలు పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, ఆర్టీసి కడప జోన్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ ధరూర్ జేంస్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వహీద్, పార్టీ ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్ సాదరంగా ఆహ్వానించి అక్కడినుండి ప్రధానమంత్రి సభా ప్రాంగణం రాగమయూరి వద్దకు చేరి ఏర్పాట్లను పరిశీలించి ఎక్కడ లోటు ఏర్పకూడదని తెలియచేసారు

# శ్రీశైలం నియోజకవర్గ ప్రజల సంక్షేమమే.. ఎమ్మెల్యే బుడ్డా ఆశయం

**: సింగిల్ విండో ఛైర్మన్ శాబుద్ధిన్**

**: స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రేడియం నూర్**

**ఆత్మకూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త:**

ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని తన నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశయమని ఆత్మకూర్ సింగిల్ విండో ఛైర్మన్ షాహబుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా బృందం ఆధ్వర్యంలో కొత్తపేట సమీపంలో తాజుద్దీన్ నవభారత్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి టిడిపి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ క్యాంప్ లో గుండెకి సంబందించిన ఈసీజీ, 2డి ఈ సి హెచ్ ఓ పరీక్షలు కంటికి సంబందించిన పరీక్షలు



ఎముకల వ్యాధి సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్ లో దాదాపు 300 మంది హాజరయ్యారు. ఆరోగ్య శ్రీ ద్వారా శ్రీ చక్ర హాస్పిటల్ సేవలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. హాస్పిటల్ ఛైర్మన్ విజయకుమార్ రెడ్డి నీ అభినందించారు. హాస్పిటల్ గుండె వ్యాధి వైద్యులు ఆంజనేయులు మాట్లాడుతూ షుగర్ బీపీ వ్యాధిగ్రస్తులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గుండె పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. అన్ని రకాల పరీక్షలు చేసి సంబంధిత వ్యాధి గ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా, ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ అకౌంటెంట్ నాగూర్ ఖాన్ యువ కిరీటం 5 వ వార్డు అధ్యక్షుడు ఖాజా మొహిద్దిన్ గారు,79 బూత్ కన్వీనర్ ఆసిఫ్ బేగ్ ,త్రైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయభ్.సయ్యద్.అసదుల్లా ,సాదిక్ డ్యూటీ డాక్టర్ మహాలక్ష్మి మేనేజర్.రాజేష్,ధర్మేంద్ర, టెక్నీషియన్ లక్ష్మి పార్వతి, కంటి వైద్య నిపుణులు వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రండి.. రండి కోడుమూరులో వందకే.. కేజి చికెన్..!

**- వ్యాపారస్థుల మధ్య నెలకొన్న పోటీతో దిగొచ్చిన ధరలు**

**- చికెన్ కోసం బారులు తీరిన ప్రజలు**






**కోడుమూరు,అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

కోడుమూరు పట్టణంలో ఇద్దరి వ్యాపారస్థుల మధ్య నెలకొన్న పోటీ తత్వంతో చికెన్ అమ్మకాలను భారీగా తగ్గించారు. కిలో చికెన్ ఒక చోట రూ.100లు ఉండగా మరో చోట రూ.110 లుగా చికెన్ కేంద్రాల దగ్గర లభిస్తుందని బోర్డులు వేయించి అమ్మకాలను జరుపుతున్నారు. వీరి మధ్య నెలకొన్న పోటీ వ్యాపారాలకు తగ్గించిన చికెన్ అమ్మకాల విషయం పట్టణంలో దావనంలా వ్యాపించడంతో పట్టణంలో ప్రజలంతా ఇదే మంచి అవకాశం అనుకుంటూ వారి కేంద్రాలకు పరుగు పరుగున తరలొచ్చి చికెన్‌ను కొంటున్నారు. ఇలాంటి అమ్మకాలన్నీ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసుకున్న చికెన్ కేంద్రాల దగ్గర మాత్రమే తగ్గింపు ధరలతో చికెన్ అమ్మకాలు జరుగుతున్నాయి. పట్టణంలో మిగతా ప్రాంతాలల్లో ఉన్న చికెన్ కేంద్రాల దగ్గర కిలో చికెన్ రూ.180 లుగా అమ్మతున్నారు. తమకు ప్రతి రోజు ఆన్‌లైన్‌లో సూచించే ధరల ప్రకారంగా చికెన్ అమ్మకాలు జరుపుతామని, నేడు ఆన్‌లైన్‌లో చికెన్ ధరలు లైవ్‌లోనే కిలో రూ.110లు లైవ్ ఉందని తెలిపారు. ఆ ప్రకారంగా తాము కిలో తప్పని సరిగా రూ.180లు అమ్మాల్సి వస్తోందని, అయితే పట్టణంలో రెండు చోట్ల ఏర్పాటు చేసిన వ్యాపారుల మధ్య నెలకొన్న పోటీతో అమ్మకాలను తగ్గించి తమ కడుపులు కొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పోటీ వ్యాపారం వల్ల నేడు తమ అమ్మకాలకు భారీగా తగ్గిపోయ్యాయి. దీంతో తగ్గించిన చికెన్ కేంద్రాలు దగ్గర జనంతో గలగలగా ఉంటే మిగతా కేంద్రాల దగ్గర తగ్గింపు లేక పోవడంతో వారి దగ్గర మాత్రం జనం లేక వారి దుఖాణాలు వెలవెల బోతున్నాయి. ఏది ఎమైన ఎక్కడా లేని విధంగా కిలో చెకెన్ వంద రూపాయలకే దొరకడంతో వాటి కోసం ప్రజలు ఎగబడ్డారు. మార్కెట్‌లో లభించే కూరగాయలు,కోడి గుడ్ల ధరల కంటే తక్కువగా చికెన్ దొరకడంతో ప్రజలంతా చికెన్ కోసం భారీగా తరలొచ్చి చికెన్‌ను కొంటున్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి : అర్బన్ సీఐ రాము

**: కురుకుంద గ్రామంలో బాల్యవివాహాలు ఫైబర్ నేరాల చట్టాలపై ప్రజలకు అవగాహన**

**: అసాంఘిక శక్తులకు కొమ్ముకాసే నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి**



**ఆత్మకూరు అక్టోబర్12 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు అర్బన్ సీఐ రాము తెలిపారు ఆదివారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, అసాంఘిక శక్తులకు కొమ్ము కాసే నేరగాళ్లపై గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేక నిగం ఉండాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరన్ ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలియజేశారు ఆన్లైన్ లో వచ్చే తప్పుడు సమాచారాలను గుర్తించుకొని ప్రజల యొక్క ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు అలాంటి వివరాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు చిన్నచిన్న విషయాలకు తగాదాలు పడకుండా ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు వెంటనే పోలీసుల దృష్టికి ఆ సమస్యను తీసుకురావాలని వివరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉరుకుంద గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్నేహమంటే.. ఇదేరా?

**: 40 ఏళ్ల సుదీర్గ స్నేమ బంధం నాడు నేడు కూడా**







**నంద్యాల, అక్టోబరు 12,ప్రభాతవార్తప్రతినిధి**

నేటి కాలంలో ఇద్దరు స్నేహితులు మాది ఎంతో ఉన్నతమైన స్నేము అంటు చిన్ని సమస్య వచ్చే సరికి నాకు అతను ఎవరో తెలియదు అనే జారుకుంటారు. కాని ఇక్కడ ఇద్దరు రాజకీయ దురుందులు 40 సంవత్సరాలుగా స్నేహితులుగా కొనసాగుతునే నేటికి వారి స్నేహబందం చెక్కు చెదరలేదు. వారే నేటి రాష్ట్ర విదన సభ స్పీకరు అయ్యన్నపాత్రుడు, మన ముస్లీం మైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌లు 1985లోతెలుగు దేశం పార్టిలో చేరిన నాడు అయన ఈయన ఎన్నో పదవులు అనుభవిస్తున్నారు. అయ్యన్న ఉత్తరాంద్ర నాయుడు కాగా ఫరూక్ రాయలసీమ ముద్దులు బిడ్డలుగా తెలుగు దేశం ప్రభుత్వం నాడు నేడు చేరగని ముద్ర వేసుకుంటున్నారు. పార్టిలో ఎన్ని అటు పోట్లు వచ్చిన కూగడా అలుపు ఎరుగని యోధులుగా పార్టిని అంటిపెట్టుకుని ఉంటున్నారు. వీరి స్నేహబందకు 40 సంవత్సరాలు అయిందని పరూక్ కార్యాలయం నుండి వెలువడ్డ పోటో నేడు హల్‌చెల్ చేస్తుంది. నేటికి కూడా పార్టి అదికారంలో ఉన్న సమయంలో ఒక్క మన విదాన సభాపతిగా మరొకరు ముస్లీంమైనార్టి సంక్షేమ మంత్రిగాకొనసాగుతున్నారు. అందుకు స్నేహమంటే ఇదే అని చెప్పక తప్పదు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**పాములపాడు, అక్టోబర్12, ప్రభాతవార్త:**

పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో కుటుంబ కలహాలతో జిలకర జయరాజు (40) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పాములపాడు పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ రమణ తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం పెద్ద ఆనందాపురం గ్రామానికి చెందిన జిలకర జయరాజుకు పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మీతో వివాహం అయింది. వీరిద్దరికి ముగ్గురు కుమారులున్నారు. భార్య భర్తలు తరచు గొడవపడేవారని ఈమధ్యకాలంలో గొడవపడి భాగ్యలక్ష్మీ పుట్టిల్లు ఇస్కాల గ్రామానికి వచ్చింది. 10వ తేది జయరాజు ఇస్కాల గ్రామానికి వచ్చి భార్యకు నచ్చుజెప్పి తమ ఊరికివెళ్తామని చెప ్పడంతో ఆమె రాకపోగా వ్యవసాయ పనుల నిమిత్తం తెలంగాణలోని సూర్యపేటకు వెళ్లడం జరిగింది. జయరాజు మనస్థాపానికి గురై ఆదివారం ఉదయం 5.30 గంటలకు గొర్రెల గుడిసెలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈఘటనపై మృతుడి తల్లి దీవెనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రమణ తెలిపారు.

# బాలుడి కుటుంబానికి ప్రదీప్‌రెడ్డి ఆర్థిక సాయం

**- రూ.10 వేలు అందజేసిన యువనేత ప్రదీప్‌రెడ్డి**

**మంత్రాలయం, అక్టోబరు12, ప్రభాతవార్త;**

మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఎద్దుల బండి ఢీకొని కురువ భీరప్ప అనే బాలుడు మృతిచెందిన సంఘటన పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా బాలుడి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడొద్దని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. అనంతరం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ గోపీనాథ్, లక్ష్మిరెడ్డి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

